అధికారులతో మాట్లాడుతున్న మంత్రి సీతక్క, పక్కన కలెక్టర్ ఇలా త్రిపాఠి

యువత ఉపాధికి దోహద పడాలి : మంత్రి సీతక్క

ములుగురూరల్, డిసెంబర్30 : జిల్లా లోని యువత ఉపాధికి ప్రైవేట్ సంస్థలు దోహదపడాలని పంచాయతీరాజ్, గ్రామీ ణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం ఆర్అండ్బీ అతిథి గృహంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వ ర్యంలో హెచ్డీఎఫ్సీ ప్రైవేట్ బ్యాంకు ప్రతి నిధులతో పాటు టాటా గ్రూప్ సంస్థ ప్రతి నిధులతో మంత్రి సమావేశం అయ్యారు. ముందుగా జిల్లా స్థితిగతులు, విద్య, వైద్య, ఉపాధి పరిస్థితులపై అధికారులు బృందానికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనం తరం మంత్రి మాట్లాడుతూ సీఎస్ఆర్ నిధులతో జిల్లాలో అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టి యువతకు ఉపాధి మార్గా లను చూపేందుకు సహకరించాలన్నారు. అనంతరం ఇన్స్పెక్టర్ మీడియా సంస్థ వారు మేడారం జాతర భక్తులకు కొత్త అనుభూతిని ఇచ్చే త్రీడీ మ్యాపింగ్ అమ లుపై చర్చించారు. దీని ద్వారా భక్తులకు జాతర విశిష్టత, ప్రత్యక్ష ప్రసారానికి ప్రణా ళికలు రూపొందిస్తున్నామని కలెక్టర్ మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పీవో అంకిత్, అదనపు కలెక్టర్ శ్రీజ, ఆర్డీవో సత్యపాల్రెడ్డి, డీఆర్డీఏ పీడీ నాగపద్మజ, ఎస్డీఎఫ్సీ బ్యాంకు ప్రతినిధి విశాల్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

జిల్లా విద్యాశాఖాధికారి రాంకుమార్

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రాంకుమార్

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 30 : పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిదని జిల్లా విద్యాశాఖ అధికారి (డీ ఈవో) ఎన్ రాంకుమార్ అన్నారు. శని వారం భూపాలపల్లి బాలికల ఆశ్రమ పాఠ శాలలో తెలంగాణ నేషనల్ గ్రీన్ కాప్స్, మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంటల్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని విద్యార్థులు, ఉపా ధ్యాయులకు 'సస్టైనబుల్ లైఫ్ స్టైల్' అనే అంశంపై ఒక రోజు శిక్షణను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డీఈవో మాట్లా డుతూ కాలుష్యాన్ని తగ్గించడానికి జ్యూట్ బ్యాగులు వాడాలని, ప్లాస్టిక్ భూతాన్ని తరిమేయాలన్నారు. జిల్లా సైన్స్ అధికారి స్వామి, ఎన్జీసీ కోఆర్డినేటర్ విద్యాసాగర్, రాష్ట్ర రిసోర్స్ పర్సన్లు శివకిరణ్, వెంకటే శ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమ్మక్క దేవత గద్దెను దర్శించుకుంటున్న భక్తులు

మేడారంలో భక్తుల సందడి

తాడ్వాయి, డిసెంబర్ 30 : మహా జా తర సమీపిస్తుండడంతో మేడారానికి భక్తుల తాకిడి పెగిరింది. శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు జంపన్న వాగులో పుణ్యాస్నానాలు చేసి గద్దెల వద్దకు చేరుకుని తల్లులకు పసుపు, కుంకుమ, ఎత్తుబెల్లం, నూతన వస్త్రాలు సమర్పించి గిరిజన సంప్రదాయం ప్రకారం మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో మేడా రం జాతర పరిసరాలు రద్దీగా మారాయి.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

మహదేవపూర్, డిసెంబర్ 30 : మండల కేంద్రంతో పాటు ఎల్కేశ్వరం, బెగ్లూర్, రాప ల్లికోట గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రా లను శనివారం పీఏసీఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి పరిశీలించారు. కొనుగోలు తీరును, రికార్డులను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. పీఈవో కుమ్మరి రాజబాబు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

తలనొప్పి వేదిస్తుందా..
★నిరంతరం తలనొప్పి, వాంతికి వచ్చినట్లుగా ఉండటం, అల్లరి భరింపలేక పోవడం, చికాకుగా ఉంటే సంప్ర: డా.పావుశెట్టి శ్రీధర్, హోమియోఫిజీషియన్, హన్మకొండ బస్టాండ్ దగ్గర, బాలసముద్రం రోడ్, ఫైర్స్టేషన్ ఎదురుగా, HNK. సెల్: 9959638214.
NTW-00

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

WANTED
★Wanted Experienced Lab-Technician, Pharmacist, PRO & Superwiser to Work at SRI SRI CARDIAC CENTER, Hanumakonda, Contact: 9966653521, 8639082085.
NTW-5682

HOUSE FOR SALE
★Hunter Road 600 Sq.yds., E/F Property with (G+1) Independent House Built in 200 yds. for Sale @ Subedari Road, Hanumakonda. Genuine Buyers only Contact @ 9052224110.
NT-319210

TO-LET
★#1-7-1589, శ్రీనివాస నగర్, HNK, కాళోజీకళాక్షేత్రం వెనకాల, హనుమాన్ టెంపుల్ ఎదురుగా 2BHK 1st Floor, Rs. 7500/- అన్ని వసతులతో కిరాయికి ఇవ్వబడును. సంప్ర: 9395561655.
NTW-00

OWN BUSINESS OFFER
★18-28 సం॥ల యువతీ యువకులకు Rs. 49,000/- ల స్వల్ప పెట్టుబడిలోనే లోకల్ ఫ్రాంచైజీతో పర్మినెంట్ బిజినెస్ ఆదాయం. మల్టీసర్వీసెస్+ట్రైనింగ్+డైలీ సపోర్ట్ @ 15 సం॥ల నమ్మకమైన సర్టిఫైడ్ సంస్థ W.W.I-Hyd. Ph: 9908743603.
NT-2580

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

మూడోరోజూ 'ప్రజా పాలన'

- ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో కొనసాగిన కార్యక్రమం
- భారీగా దరఖాస్తులు సమర్పించిన ప్రజలు
- పాల్గొన్న ప్రత్యేకాధికారులు, సిబ్బంది

మహదేవపూర్ : దరఖాస్తులు తీసుకుంటున్న ఆర్డీవో నారాయణ

భూపాలపల్లిరూరల్/కృష్ణకాలనీ/మహదేవ పూర్/కాళేశ్వరం/చిట్యాల/రేగొండ/మహాము త్తారం/ఏటూరునాగారం/మంగపేట/ వెంకటా పురం (నూగూరు)/వెంకటాపూర్ ,డిసెంబర్ 30 : ప్రభుత్వం ఐదు గ్యారెంటీల అమలులో భాగంగా చేపట్టిన ప్రజా పాలన కా ర్యక్రమం మూడో రోజైన శనివారం ములుగు, జయశం కర్ భూపాలపల్లి జిల్లాల్లో కొనసా గింది. ప్రత్యే కాధికారులు, అధికారులు, సిబ్బంది ఆయా గ్రా మాల్లో కౌంటర్లను ఏర్పా టు చేసి పెద్ద ఎత్తున హాజరైన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిం చారు. ఇందులో భాగంగా భూపాలపల్లి పట్ట ణంలోని 8వ వార్డు జవహర్నగర్కాలనీ, 16వ వార్డు రాంనగర్, 17వ వార్డు సుభాష్కాలనీ, 22వ వార్డు లక్ష్మీనగర్లో జరిగి కార్య క్రమాల్లో మున్సిపల్ చైర్పర్సన్ సెగ్గం వెంకటరాణి పాల్గొ ని దరఖాస్తులు స్వీకరించారు. ఆమె వెంట కౌన్సిలర్లు నూనె రాజు పటేల్, ముంజంపెల్లి మురళీధర్, దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీం దర్ గౌడ్ తదితరులున్నారు. మహ దేవపూర్ మండల కేంద్రంతో పాటు ఎన్కపల్లి, బొమ్మా పూర్ గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ తీరును కాటారం ఆర్డీవో కే నారాయణ పరిశీలించారు. మండల ప్రత్యేకాధికారి, డీఎల్పీవో సుధీర్ కుమార్, ఎంపీపీ బన్సోడరాణి బాయి, జడ్పీ టీసీ గుడాల అరుణ, తహసీల్దార్ లక్ష్మీ రాజ య్య, ఎంపీడీవో రవీంద్రనాథ్, ఎంపీవో ప్రసా ద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాళే శ్వరం, అన్నారం, పలుగుల, కన్నెపల్లి, మద్దులపల్లి తది తర గ్రామాల్లో కార్యక్రమం కొనసాగగా, తహ సీల్దార్ లక్ష్మీరాజం కాళేశ్వరంలో పాల్గొని దర ఖాస్తులు స్వీకరించారు. చిట్యాల మండలం లోని 25 జీపీల్లో ప్రజలు దరఖాస్తులు అందజే యగా, జూకల్ గ్రామ సభను మండల ప్రత్యేకా ధికారి, జడ్పీ సీఈవో విజయలక్ష్మి సందర్శిం చారు. ఇప్పటి వరకు మండలంలో 2,457 దర ఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీవో రామయ్య తెలిపారు. రేగొండ మండలంలోని రామన్నగూ డెం, దమ్మన్నపేట, కొత్తపల్లిగోరి, రూపిరెడ్డిపల్లె గ్రామాల్లో దరఖాస్తుల స్వీకర ణను మండల ప్రత్యేకాధికారి సామేల్ ప్రారంభించారు. అడిష నల్ ఎస్పీ నరేశ్కుమార్ మండల కేంద్రంతో పాటు, బాగిర్ధిపేట, దుంపిల్లపల్లె గ్రామ సభలను పరిశీలించారు. ఎంపీడీవో సురేందర్గౌడ్, తహ సీల్దార్ సత్యనారాయణ స్వామి, ఏవో వాసుదే వరెడ్డి, ఎస్సై శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. మహాముత్తారం మండలంలోని పలు గ్రామా ల్లో ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యద ర్శులు, ప్రజా ప్రతినిధులు తదితరులు దరఖా స్తులు సీక్వరించారు. ములు గు జిల్లా ఏటూరు నాగారం మండలం కొం డాయి, రొయ్యూరు, శంకరాజుపల్లి గ్రామాల్లో శనివారం ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో పాటు జనరల్ దరఖాస్తుల కోసం కూడా ప్రత్యేక కౌంటర్ను ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లలో ఎక్కువగా రేషన్ కార్డు కావాలని, కార్డులో పేర్లు నమోదు చేయాలని కోరుతూ కొందరు దరఖాస్తులు సమర్పించారు. కార్యక్ర మాల్లో మండల ప్రత్యేకాధికారి, జడ్పీ సీఈవో ప్రసూనారాణి, త హసీల్దార్ సృజన్కుమార్, ఎంపీడీవో కుమార్, ఎంఆర్ఐ శ్రీనివాస్ పాల్గొ న్నారు. సీఐ రాజు, ఎస్సై కృష్ణ ప్రసాద్ ఆధ్వ ర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. మంగపేట మండలం కమలాపురంలో తహసీ ల్దార్ వీరస్వామి, కోమటిపల్లిలో ఎస్సీ కార్పొరే షన్ ఈడీ, మండల ప్రత్యేక అధికారి తుల రవి, సూపరింటెండెంట్ ఆలేటి సుదర్శన్, పూరేడుప ల్లిలో ఎంపీవో మమత ఆధ్వర్యంలో ప్రజాపా లన బృందాలు మూడవ రోజు దరఖాస్తుల స్వీక రణ చేపట్టారు. ఎంపీడీవో శ్రీధర్, ఎస్సై రవికు మార్, వ్యవసాయ శాఖ అధికారి చేరాలు, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్రావు పాల్గొ న్నారు.వెంకటాపురం (నూగూరు) మండ లంలో స్పెషలాఫీసర్ అరవింద్కుమార్రెడ్డి, తహసీల్దార్ సరికొమ్ముల సమ్మయ్య, ఎంపీ డీవో అడూరి బాబు, ఏఈ శ్రీనివాసరావు, వెంకటాపురం జీపీ కార్యదర్శులు ప్రవీన్ ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో 999, లక్ష్మీపురం 208, కేశవా పూర్ 803, వెల్తుర్లపల్లి గ్రామం లో 253 దర ఖాస్తులు స్వీకరించినట్లు మండల ప్రత్యేక అధి కారి, జిల్లా మత్స్యశాఖ అధికారి పిల్లి శ్రీపతి తెలి పారు. ఆయా గ్రామాల్లో ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ శివకుమార్, ఎస్సై చల్లా రాజు తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్లలో..
టేకుమట్ల మండలంలోని పలు గ్రామాల్లో దర ఖాస్తులు స్వీకరించగా, ప్రత్యేకాధికారి శైలజ, ఎంపీడీవో అనిత, తహసీల్దార్ మంజుల, ఎంపీ వో సురేశ్, సర్పంచ్లు, ఎంపీటీసీలు, కార్య దర్శులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణకాలనీ : దరఖాస్తులను స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి

వెంకటాపూర్ : ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు

ఏటూరునాగారం: రొయ్యూరులో దరఖాస్తులు అందచేస్తున్న మహిళలు

భూపాలపల్లిలో 23,137 దరఖాస్తులు

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 30 : జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలో శనివారం నిర్వ హించిన ప్రజా పాలన గ్రామ సభల్లో ప్రజల నుంచి 23,137 దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ భవేశ్ మిశ్రా ఒక ప్రకటనలో తెలిపా రు. భూపాలపల్లి మండలంలో 923, చిట్యా లలో 1,557, గణపురంలో 2,967, కాటా రంలో 3,263, మహదేవ్పూర్లో 1,769, మల్హార్లో 1,573, మొగుళ్లపల్లిలో 2,725, మహాముత్తారంలో 1,191, రేగొండలో 2, 209, పలిమెలలో 796, టేకుమట్లలో 1,75 9, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో 2,4 05 దరఖాస్తులు వచ్చినట్లు వెల్లడించారు.

గంజాయిపై ప్రత్యేక నజర్

- జిల్లాలో 15 శాతం పెరిగిన క్రైం రేటు
- సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి
- 'నూతన' వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి
- భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

జయశంకర్ భూపాలపల్లి. డిసెంబర్ 30 (న మస్తే తెలంగాణ) : జిల్లాలో గంజాయి అమ్మకా లు, సేవిస్తున్న వారిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ప్రభాకర్ ఖరే అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంలో గం జాయి విక్రయాలు, సేవిస్తున్న వారి సంఖ్య పెరు గుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఈ విష యమై స్పెషల్ డ్రైవ్తో కఠినంగా వ్యవహరిస్తా మని అన్నారు. విద్యా సంస్థల్లో సమావేశాలు నిర్వహించి విద్యార్థులకు డ్రగ్స్పై అవగాహన కల్పిస్తామన్నారు. గత ఏడాదితో పోలిస్తే క్రైం రేటు 15 శాతం పెరిగిందన్నారు. గతేడాది సైబర్ కేసులు 217 నమోదు కాగా ఈ సంవత్సరం 23 నమోదయ్యాయన్నారు. ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, బీహార్, యూపీల నుంచి నేరగాళ్లు తమ కార్యకలాపాలు కొనసాగి స్తుంటారని, పాస్వర్డ్, ఓటీపీలు ఎవరికీ చెప్పొ ద్దని సూచించారు. జిల్లాలో ఈ ఏడాది 26,863 ఎంపీ యాక్ట్ కేసులు నమోదు కాగా రూ. 74,14,985 అపరాధ రుసుం వసూలు చేశా మని, 1,260 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 619 మందిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచామ న్నారు. అలాగే రోడ్డు ప్రమాదాల్లో 87 మంది చనిపోయారని, 168 మందికి తీవ్ర గాయాల య్యాయన్నారు. 314 గుడుంబా కేసులు నమోదు కాగా 10,233 లీటర్ల గుడంబాను సీజ్ చేసినట్లు తెలిపారు. లోక్ అదాలత్లో 1,253 కేసులు పరిష్కారమైనట్లు పేర్కొన్నారు. అలాగే 280 పెటీ కేసులు నమోదైనట్లు చెప్పారు. 12 గంజాయి కేసులు నమోదు చేసి రూ. 2,97,300 విలువ చేసే 16 కిలోల ఎండు గం జాయిని స్వాధీనం చేసుకుని 30 మందిని అరెస్ట్ చేశామని తెలిపారు. అలాగే ఇసుక అక్రమ రవా ణాలో 74 కేసులు నమోదు చేసి 82 వాహనాలు సీజ్ చేసి 112 మందిని అరెస్టు చేసినట్లు వెల్లడిం చారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాలో 22 కేసులు నమోదు చేసి 1,464 క్వింటాళ్ల బియ్యం సీజ్ చేసి 43 మందిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ముగ్గురిపై రౌడీషీట్ ఓపెన్ చేశామని, వారి ప్రవ ర్తన సక్రమంగా ఉంటే తొలిగిస్తామన్నారు. నేర రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ సహకరించా లని కోరారు. ఆదివారం కొత్త సంవత్సరం వేడు కలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవా లని, డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు కొనసాగు తాయని ఎస్పీ తెలిపారు. సమావేశంలో అడిష నల్ ఎస్పీ (అడ్మిన్) ఏ నరేశ్ కుమార్, అడిషనల్ ఎస్పీ (ఏఆర్) శ్రీనివాస్ పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు విశేష కృషి

ములుగు ఎస్పీ గౌస్ ఆలం

వార్షిక నేర నివేదికను ఆవిష్కరిస్తున్న ఎస్పీ గౌస్ ఆలం, అదనపు ఎస్పీ, ఓఎస్డి, ఏఎస్పీలు, డీఎస్పీలు

ములుగు, డిసెంబర్30 (నమస్తే తెలంగాణ) : ములుగు జిల్లాలో ప్రజల శాంతి భద్రతలకు పరిరక్షణ కల్పించేలా పోలీస్ శాఖ విశేష కృషి చేసిందని ఎస్పీ గౌష్ఆలం తెలిపారు. శని వారం తన కార్యాలయంలో ఎస్పీ 2023 సం వత్సరంలో జిల్లా పోలీస్ శాఖ ద్వారా చేసిన సేవలను విలేకరులకు వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వ హించినట్లు తెలిపారు. మేడారం మినీ జాత రను విజయవంతం చేశామన్నారు. నాలుగు పోలీస్ సర్కిల్లు, 10 పోలీస్స్టేషన్ల పరిధిలో మోటర్ వాహనాల చట్టంలో భాగంగా 28,819 కేసులు నమోదు చేసి రూ.55.51 లక్షల జరిమానాలు విధించామన్నారు. 116 డ్రంక్అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి న్యాయమూర్తితో జరిమానా విధింపజేశామని తెలిపారు. 22 రోడ్డు ప్రమాదాల్లో 71మంది మృతి చెందగా 94 మందికి గాయాలయ్యా యన్నారు. 186 కేసులు బుక్ చేసి 2,328 లీటర్ల గుడుంబాను ధ్వంసం చేసి 268మం దిని అరెస్టు చేశామని ఎస్పీ తెలిపారు. మూడు కేసుల్లో 18 కిలోల గంజాయిని పట్టుకొని నలుగురి అరెస్టు చేశామన్నారు. లోక్ అదాలత్ ద్వారా 399 కేసులను పరిష్కరించపజేసినట్లు వివరించారు. నాలుగు కేసుల్లో 86 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు చెప్పారు. 396 కేసుల్లో 1,489 మందిని బైండోవర్ చేశామని అన్నారు. జిల్లాలో 51 దొంగతనాల కేసులు నమోదు కాగా , 25 కేసుల్లో రూ.20 లక్షల సొత్తును స్వాధీనం చేసుకొని బాధితు లకు అందజేశామన్నారు. గతంతో పోల్చు కుంటే ములుగు జిల్లాలో నేరాల సంఖ్య తగ్గిం దని ఎస్పీ వెల్లడించారు. మావోయిస్టు ప్రభా వత ప్రాంతం కావడంతో 10 కేసుల్లో 40 మంది మావోయిస్టు సభ్యులను అరెస్టు చేయగా ఐదుగురు సభ్యులు పోలీస్లకు లొంగిపోయారని ఎస్పీ చెప్పారు. వారి నుంచి 20 జిలిటెన్స్ స్టిక్స్, ఎనిమిది డిటోనేటర్లు, 36రౌండ్ల ఎస్ఎల్ఆర్ బుల్లెట్లు, ఎనిమిది రౌండ్ల 9ఎంఎం బులెట్లులను స్వాధీనం చేసుకున్నామన్నారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి 151 సైబర్ నేరాల్లో 127 కేసు లను పరిష్కరించి రూ.14 లక్షలను బాధితు లకు అందజేశామన్నారు. సమావేశంలో అద నపు ఎస్పీ సదానందం, ఓఎస్డీ అశోక్కుమార్, ఏటూరునాగా రం ఏఎస్పీ సంక్తీర్, ఇతర అధి కారులు పాల్గొన్నారు.

పోలీస్ అధికారులకు పదోన్నతులు
ములుగురూరల్: జిల్లాలో పనిచేస్తున్న పలు వురు హెడ్ కానిస్టేబుళ్లకు ఏఎస్సైగా పదోన్నతి లభించింది. స్పెషల్ బ్రాంచ్లో హెడ్ కానిస్టే బుల్ ఎం రమేశ్బాబుకు అదే విభాగంలో ఏ ఎస్సైగా పదోన్నతి లభించింది. కన్నాయిగూ డెం, తాడ్వాయి, మంగపేట పీఎస్ల హెడ్ కా నిస్టేబుళ్లు నర్సయ్య, నారాయణ, లక్ష్మయ్యకు సైతం ఏఎస్సైగా పదోన్నతి లభించింది. శని వారం స్పెషల్ బ్రాంచ్లో పనిచేస్తున్న రమేశ్ బాబు ఎస్పీ గౌష్ఆలంను మర్యాదపూర్వ కంగా కలువగా ఎస్పీ ఆయనకు శుభాకాంక్షలు తెలిపి పదోన్నతి బ్యాడ్జిని అమర్చారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

కాటారం, డిసెంబర్ 30 : స్వయంకృషి స్వ చ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కాటారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శనివారం పాఠశాలలో విద్యార్థులతో కేక్ కట్ చేయించి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు సతీశ్, విక్రమ్, ఆదిత్య రావు, సతీ శ్, పవన్, బన్ని, సుమన్, సీఆర్పీఎఫ్ జ వాన్ మనోహర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఆరు గ్యారెంటీల కోసమే ప్రజా పాలన

- కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం ఉండదు
- అవినీతి రహిత పాలన అందిస్తాం
- రూ. 3 కోట్లతో ధన్వాడ-బూడిద పల్లి రోడ్డు నిర్మాణం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్బాబు



దరఖాస్తు స్వీకరిస్తున్న మంత్రి శ్రీధర్బాబు

కాటారం, డిసెంబర్ 30 : కాంగ్రెస్ ప్రభు త్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను పక డ్బందీగా అమలు చేసేందుకే ప్రజా పాలన గ్రా మసభలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరి శ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు అన్నారు. మండలంలోని ధన్వాడలో శనివారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో ఆయ న కలెక్టర్ భవేశ్ మిశ్రాతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కిచ్చిన హామీలు అమలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని, ప్రజలు కార్యాల యాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ యంత్రాంగం ప్రజల వద్దకు వచ్చి దర ఖాస్తులు స్వీకరిస్తున్నదన్నారు. జనవరి 6 వర కు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో అర్జీలు సమర్పించవచ్చని తెలిపారు. మహాలక్ష్మి, చే యూత, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, గృ హ జ్యోతి పథకాలకు దరఖాస్తులు స్వీకరిస్తు న్నామని, అర్హులైన వారికి త్వరలోనే నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తామన్నారు. త్వరలో రూ. 3 కోట్లతో ధన్వాడ నుంచి బూడిదపల్లి వర కు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తామన్నా రు. కాటారం మండలాభివృద్ధికి, మహిళల స్వ యం ఉపాధికి సహాయ సహకారాలు అందజే స్తామని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో కే నా రాయణ, ఎంపీపీలు పంతకాని సమ్మయ్య, మల్హార్రావు, ఎంపీటీసీ మమత, జాడి మహే శ్వరి, సర్పంచ్ నరేశ్, ఎస్ఈ మల్సూర్, తహసీ ల్దార్ నాగరాజు, ఎంపీడీవో శంకర్ నాయక్, ప్రత్యేకాధికారి సంజీవరావు పాల్గొన్నారు.

లోక్ అదాలత్కు భారీ స్పందన

భూపాలపల్లిలో 4,199, ములుగులో 2,790 కేసుల పరిష్కారం

కేసులు పరిష్కరిస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్

కృష్ణకాలనీ/ములుగు రూరల్, డిసెంబర్ 30 : జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వ ర్యం లో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అ దాలత్కు భారీ స్పందన లభించింది. ఒక్క రో జులోనే భూపాలపల్లిలో 4,199, ము లుగు లో 2,790 కేసులు పరిష్కా రమ య్యా యి. భూపాలపల్లిలో సివిల్ 8, క్రిమిన ల్ 1,248, పీఎల్సీ కేసులు 2,943, అలాగే ములుగులో 4 బెంచీలను ఏర్పాటు చేసి 821 పెండింగ్, 804 క్రిమినల్తో పాటు వివిధ కేసులను పరిష్కరించారు. ఈ సంద ర్భంగా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్లు మాట్లాడుతూ కక్షి దారులు తమ కేసుల్లో రాజీ కుదుర్చుకొని ప్రశాంత జీవితాన్ని గడ పాలన్నారు. లోక్ అ దాలత్లో ఇచ్చిన తీర్పు నకు అప్పీల్ ఉం డదని వారు తెలిపారు. కార్య క్రమంలో ము లుగు ఎస్పీ గౌష్ ఆలం, న్యా య సేవాధికార సంస్థ కార్యదర్శులు, జూని యర్ సివిల్ జడ్జి లు, న్యాయవాదులు, కక్షిదారులు తదిత రులు పాల్గొన్నారు.

భగత్సింగ్ను స్ఫూర్తిగా తీసుకోవాలి

ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు.

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 30 : విద్యా ర్థులందరూ భగత్సింగ్ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డు స్మరణ్, కుమ్మరి రాజ్కుమార్ అన్నారు. శని వారం ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట ఉన్న భగత్సింగ్ విగ్రహానికి పూలమాల వేసి, జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమానత్వాన్ని సాధించడం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరా డుతుందన్నారు. నాయకులు రఘు, చరణ్, రమ్య, వాణి, సాగర్, కమల్ పాల్గొన్నారు.

రామప్పలో పర్యాటకుల సందడి

వెంకటాపూర్, డిసెంబర్ 30 : రామప్ప దేవాలయం శనివారం పర్యాటకులు, విద్యార్థులు, భక్తులతో సందడిగా మారింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి